## బీఆర్ఎస్ నాయకుల ముమ్మర ప్రచారం



ఉట్నూర్ : వర్షంలో ప్రచారం చేస్తున్న నాయకులు

ఉట్నూర్, నవంబర్ 27 : బీఆర్ఎస్ గెలుపును కోరుతూ ఆ పార్టీ నాయకులు మండల కేంద్రంలోని 82వ పోలింగ్ కేంద్రం పరిధిలో సోమవారం ఇంటింటికీ ప్రచారం చేశారు. ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ నమూనా బ్యాలెట్ చూపుతూ ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సత్తన్న, నాయకులు వాసు, రాథోడ్ శ్యాం, పోశవ్వ, బబిత, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉట్నూర్ మండలంలో..



ఉట్నూర్‌రూరల్ : దంతన్‌పల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న ఎంపీపీ, డీసీసీబీ డైరెక్టర్

ఉట్నూర్ రూరల్, నవంబర్ 27 : ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్, డీసీసీబీ డైరెక్టర్ సామ ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ కోరారు. సోమవారం మండలంలోని దంతన్‌పల్లి, నాగాపూర్ గ్రామాల్లో నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేసి మ్యానిఫెస్టోను వివరించారు. ఓటర్లను కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు దాసండ్ల ప్రభాకర్, ముజీబ్‌ఖాన్, సులేమన్ యాఫై, సందీప్ రెడ్డి, మల్లారెడ్డి, సత్యం, నవీన్, సురేశ్, రాజన్న, నజీర్, మోతీలాల్, లచ్చన్న, రవి,తిరుపతి పాల్గొన్నారు. అలాగే హీరాపూర్, హస్నాపూర్, ఎక్స్‌రోడ్, నాగాపూర్, లక్కారం గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉపేందర్, ఎంపీటీసీలు లచ్చు, శారద, నాయకులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామిని దర్శించుకున్న జయలక్ష్మి



ఇచ్చోడ : పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్ భార్య జయలక్ష్మి

ఇచ్చోడ, నవంబర్ 27 : మండలంలోని సిరిచెల్మ మల్లికార్జున స్వామిని సోమవారం ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్ భార్య జయలక్ష్మి దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. జాన్సన్ నాయక్ భారీ మెజార్టీతో గెలుపొందాలని వేడుకున్నారు. కార్యక్రమంలో కుటుంబీకులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నాగోబాను దర్శించుకున్న..



ఇంద్రవెల్లి: భూక్యా జయలక్ష్మిను శాలువాతో సన్మానిస్తున్న మెస్రం వంశీయులు

ఇంద్రవెల్లి, నవంబర్ 27 : మండలంలోని కేస్లాపూర్ నాగోబా ఆలయంలో ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్ సతీమణి, తిరుపతి దేవస్థానం ఏఈ భూక్యా జయలక్ష్మి ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం మెస్రం వంశీయులతో కలిసి నాగోబాను దర్శించుకున్నారు. మెస్రం వంశీయులు ఆమెను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో నాగోబా ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం తుకారాం, నాగోబా ఆలయ పూజారి మెస్రం షేకు. మెస్రం వంశీయులు లింబారావ్, తదితరులు పాల్గొన్నారు.



ఎదులాపురం : కిరాణా దుకాణంలో ఓటు అభ్యర్థిస్తున్న దుర్గం ట్రస్ట్ చైర్మన్ శేఖర్



జైనథ్ : ఆనంద్‌పూర్‌లో ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ అరుంధతి

# అభివృద్ధికి పట్టం కట్టండి

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న



ఎదులాపురం: ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ మాజీ సెల్ జిల్లా అధ్యక్షుడు

ఎదులాపురం, నవంబర్ 27 : ఆదిలాబాద్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న కోరారు. సోమవారం పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో పర్యటించగా ఆయనకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. అనంతరం దివ్యాంగులకాలనీ, శివాజీచౌక్, బ్రాహ్మణవాడ, కుమార్‌పేట్, పాత బస్టాండ్ కాలనీల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలీన వార్డుల్లో మౌలిక వసతులలు కల్పించేలా కృషి చేశామని తెలిపారు. ఓపెన్ జిమ్‌లు, పార్కుల ఏర్పాటుతో పాటు ప్రజలకు అన్ని రకాల సదుపాయాలు కల్పించినట్లు వివరించారు. అండర్ డ్రైనేజీ, రహదారుల నిర్మాణాలతో పాటు తాగు నీటి సౌకర్యం కల్పించి ప్రజల సమస్యలు దూరం చేసినట్లు పేర్కొన్నారు. అన్ని వర్గాలకు అండగా నిలిచేలా బీఆర్ఎస్ ప్రభుత్వం పథకాలు ప్రవేశపెట్టిందని, పథకాలు నిర్విరామంగా కొనసాలంటే కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ జహీర్ రంజానీ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అలాల్ అజయ్, నాయకులు మిషు శ్రీనివాస్, సలీంపాషా, ప్రమోద్, గందేవార్ శివకుమార్, బాదన్ గంగన్న, చిన్న పటేల్, సాగర్, రాజు,కృష్ణ పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

ఎదులాపురం, నవంబర్ 27 : ఓల్ బస్టాండ్ వద్ద హ్యాండిక్యాంప్ కాలనీ చెందిన ప్రమోద్‌కుమార్ ఆధ్వర్యంలో 100 మంది యువకులు సోమవారం ఆదిలాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన పది సంవత్సరాల్లో తెలంగాణలో యువతకు విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. ఆదిలాబాద్‌లో రెండు ఐటీ పరిశ్రమలు ఏర్పాటు చేసి అందులో 250 మంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించామన్నారు. పట్టణంలో రూ.40కోట్లతో నూతన ఐటీ టవర్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని అందులో 5వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పించ బడుతాయన్నారు. ఈ ఎన్నికలో యువత కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు దాసరి రమేశ్, నాయకులు శ్రీనివాస్, మిష్ణు, తదితరులు పాల్గొన్నారు.

### బీజేపీ, కాంగ్రెస్ ముఖ్య నేతలు బీఆర్ఎస్‌లో చేరిక

ఎదులాపురం, నవంబర్ 27 : బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పెద్దసంఖ్యలో పార్టీలో చేరికల పర్వం కొనసాగుతుందని ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న అన్నారు. ఆదిలాబాద్‌తో పాటు గ్రామీణ ప్రాంతానికి చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ ముఖ్య నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకున్నారు. కొడప సోనేరావ్ సొంత గూటికి చేరగా రామాయి హత్తిగుట్టకు చెందిన నాయకులుతో పాటు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షుడు షేక్ కలీం, వడ్డెర కాలానికి చెందిన 100 మంది బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజానీ, నాయకులు కేతపల్లి సంతోష్, యూనిస్ అక్బానీ, రాము, తదితరులు పాల్గొన్నారు.



ఎదులాపురం: బీజేపీకి చెందిన ప్రమోద్‌కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న

### బీఆర్ఎస్‌తో సకల జనుల సంక్షేమం

ఎదులాపురం, నవంబర్ 27 : బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తేనే సకల జనులకు సంక్షేమ ఫలాలు అందుతాయని దుర్గం ట్రస్ట్ చైర్మన్ శేఖర్ అన్నారు. సోమవారం పట్టణంలోని భుక్తపూర్, గాంధీనగర్ వార్డుల్లో దుర్గం ట్రస్ట్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ సభ్యులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆదిలాబాద్‌లో జరిగిన అభివృద్ధిని వివరించారు. ఈ నెల 30వ తేదీన జరిగి ఎన్నికలో కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో దయానంద్ కాంబ్లే, జబడే బాబాసాహెబ్, దుర్గం నారాయణ, గంగారాం బోర్కర్, అనిల్ సాల్వే, సూరజ్ సోన్ కాంబ్లే, మహేందర్, కావేటి మోహన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

### ముఖ్య నాయకులతో సమావేశం

ఎదులాపురం, నవంబర్ 27 : ఎన్నికల తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో బీఆర్ఎస్ ముఖ్య నాయుకులు పకడ్బందీగా కార్యచరణతో ముందుకు సాగి ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్నను భారీ మెజార్టీతో గెలుపే లక్ష్యంగా పని చేయాలని బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు, వార్డు ఇన్‌చార్జి విజ్జగిరి నారాయణ సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని న్యూహౌసింగ్ బోర్డు కాలనీలో కౌన్సిలర్ పవన్ నాయక్ కార్యాలయంలో 9,10,11,12,41 వార్డులకు సంబంధించిన బీఆర్ఎస్ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. 30వ తేదీన చేయాల్సిన పనులు , అంతకు ముందు కార్యకర్తలు, పోలింగ్ బూత్ ఉన్న వారి వివరాలు తెలుసుకున్నారు. సమావేశంలో వార్డు కౌన్సిలర్ పవన్‌నాయక్, వార్డు ఇన్‌చార్జి చిలుక విలాస్, వార్డు అధ్యక్షుడు దయాకర్, వామన్, ప్రశాంత్ రెడ్డి, నాయకులు భూమన్న, మల్లేశ్, రత్నకిశోర్, అజయ్, అరవింద్, సిరాజ్, మునీర్, రాజేశ్‌యాదవ్, అన్వర్, కలీమ్, పటాడేరాజు, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

### జైనథ్ మండలంలో..

జైనథ్, నవంబర్ 27 : జైనథ్, గిమ్మ, కౌఠ, సావాపూర్, సాంగ్వి, లక్ష్మీపూర్, బెల్లూరి గ్రామాల్లో జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మ్యానిఫెస్టోను వివరిస్తూ జోగు రామన్న గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి, సర్పంచ్‌లు రాధిక– సాయినాథ్, దేవన్న, విఠల్ రెడ్డి, నాయకులు గడ్డం పోతారెడ్డి, పరమేశ్వర్, రుక్మన్న, ఆనంద్‌రావ్, సునీల్, దాసరి రాములు, ప్రభాకర్, దత్తు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎదులాపురం: కొడప సోనేరావ్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న

## పోలింగ్‌ను పకడ్బందీగా నిర్వహించాలి

ఎదులాపురం, నవంబర్ 27 : అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌ను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, సమాచార స్లిప్పుల పంపిణీ , రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటు, ఈవీఎం యంత్రాల తరలింపు ,కౌంటింగ్ ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు పోలింగ్ నిర్వహణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, బోథ్,ఆదిలాబాద్ రిటర్నింగ్ అధికారులు చాహత్ బాజ్‌పాయ్, స్రవంతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన యువకులు

జైనథ్(బేల), నవంబర్ 27 : బాది గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ యువకులు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మనోహర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రమోద్‌రెడ్డి, నాయకులు జక్కుల మధుకర్, తేజ్‌రావ్, పాల్గొన్నారు.